# అంగరంగ వైభవంగా శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి బోనాలు

**బేగంపేట జూన్ 24, ప్రభాతవార్త:** చారిత్రాత్మకమైన శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి బోనాలను రాజకీయాలకు అతీతంగా అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని,శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతర ఉత్సవాల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ జాతర 2025 బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ శాఖల అధికారులతో ఆలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, కార్పోరేటర్ చీరు సుచిత్రా శ్రీకాంత్,మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరర్‌రెడ్డి,సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ, శైలజారామయ్యర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆషాడ బోనాలు 2025ను వైభవంగా నిర్వహిస్తామ న్నారు. ఈ నెల 26న గోల్కొండ తొలిబోనంతో ప్రారంభమై, ఒకటిన బల్కంపేట ఎల్లమ్మ అమ్మ వారి కళ్యాణం,13న ఉజ్జయినీ మహాకాళీ బోనం,14న రంగం (భవిష్యవాణి) ,20లాల్ దర్వాజ బోనాలతో నెలరోజుల పాటు హైదరాబాద్‌లో జరిగే ఆషాడ బోనాలను అంగ రంగ వైభవంగా నిర్వహించను న్నట్లు ఆయన తెలియజేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరుపున అన్ని రకాలైన ఏర్పాట్లు చేస్తున్నామని,దేవాదాయ ధర్మాదాయ శాఖ, రెవెన్యూ,పోలీసు విద్యుత్,జలమండలి,అన్ని శాఖల సహకారంతో బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. హైదరాబాద్ నగరానికి దేశ,విదేశాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను హైదరాబాద్ ప్రజలు ఎంతో ఆప్యాయంగా ఆత్మీయంగా చూసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.ప్రభుత్వం తరుపున ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కావని,అందుకే ప్రజలు సహకరించి అమ్మ వారి జాతరను ఎంతో వైభవంగా జరుపుకోవాలన్నారు.దేవాలయ ఏర్పాట్లలో భాగస్వామ్యం అవుతున్న అందరికీ పొన్నం అభినందనలు తెలియజేసారు.


శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయం లోపల కేబుల్ వైర్లు కొత్తవి వేసి ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా చూడాలని మహంకాళీ ఈ ఓ కు మంత్రి పొన్నం సూచించారు.బారి కేడింగ్‌తో పాటు జాలి ఏర్పాటు చేయాలన్నారు.ఆతిధ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసిపోరన్నారు.దేశ విదేశాల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఆతిధ్యం ఇవ్వాలని నగరవాసులను కోరారు.ఏఏ పండుగలు ఆయా ప్రాంతాల్లో జరుగుతున్నాయో అధికారులు ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా గుర్తించి తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.అవసరమైతే రెండు సార్లు తాగునీటి సరఫరా చేయాలన్నారు.హైదరాబాద్ మొత్తం ఒకే సారి అయితే కొంత ఇబ్బంది ఉంటుందని, కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో బోనాలు ఉంటాయి కాబట్టీ భద్రత విషయంలో పోలీసులు పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అమ్మ వారి ఆశీర్వాదం ఉండాలన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. 3600దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశం జరిగిందన్నారు. గోల్కొండ, శ్రీఉజ్జయినీ మహాకాళీ, బల్కంపేట, లాల్ దర్వాజ ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరగనున్నాయన్నారు. జోగినులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు.మాకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని,బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీలు వస్తే ఇబ్బందులు ఉండవని మంత్రి పేర్కొన్నారు.ఉజ్జయినీ మహాకాళీ బోనాలు చరిత్రలో నిల్చిపోయే విధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.దక్కన్ మాన సేవా సమితీ,ఇతర సంస్థలు అమ్మ వారి ఆలయం వద్ద చాలా సేవా కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు.అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని,పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బోనాల జాతరను విజయ వంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# బోనాల ఉత్సవాలకు మరింతగా పెరిగిన విశిష్టత

**బేగంపేట జూన్ 24,(ప్రభాతవార్త):** రాష్ట్ర పండుగగా ప్రకటించిన తరువాతనే బోనాల ఉత్సవాల విశిష్టత మరింత పెరిగిందని,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో నిర్వహించిన బోనాల జాతర 2025 సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కల్సి ఎమ్మెల్యే తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ తెలంగాణా సంస్కృతిని చాటిచెప్పే బోనాల ఉత్సవాలను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర పండుగగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు.నాటి నుంచి బోనాల ఉత్సవాల విశేష ప్రాముఖ్యం లభించిందన్నారు. ఈ బోనాల ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా గోల్కొండ, సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ, పాత బస్తీ ప్రాంతాల్లో ఎంతో సందడి ఉంటుందన్నారు.


బోనాల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

మహాంకాళీ అమ్మ వారి జాతర 14న రంగం, అంబారీ ఊరేగింపు కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు.

# క్రీడా పాఠ్యాంశంగా ఈతను చేర్చాలి: కోల రవీందర్ ముదిరాజ్

**జీడిమెట్ల, జూన్ 24, (ప్రభాతవార్త):** ఈత ఒక సాధన పాఠ్యాంశంలో చేర్చాలని ఈత సాధన తెలిపారు ప్రతి ఏటా ఉమ్మడి రాష్ట్రంలో 1000 నుంచి 1500 మంది విద్యార్థులు చనిపోతున్నారని ఈత పాఠ్యాంశంలో చేరుస్తే ఈత వచ్చిన వారికి రెండు మార్కులు వచ్చే విధంగా ఇంట్లో ఉన్న ఇంకుడు గుంత ఉన్న రెండు మార్కులు వచ్చే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ కోరారు. మంగళవారం జ్యోతిరావు పూలే భవన్‌లో నిర్వహించిన ప్రజా వాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్య రూపంలో 30 మంది జిల్లా కలెక్టర్లకు గత ముఖ్య మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు విజ్ఞప్తి ఇవ్వడం జరిగిందన్నారు. అయినా ఇంతవరకు అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమని, విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఎలా చెప్పాలంటే ఈత వచ్చినవారు నీటిలో నీళ్ళు చిమ్ముతూ కాళ్లు చేతులు నీళ్లపై కొడుతూ ఈదుకుంటూ పైకొస్తారని చెప్పాలని, అలాగే ఈత రానివారు నీళ్ళ తాగుతారు భయంతో చేతులు పైకి కాళ్లు కిందికి పెట్టి చనిపోతారు అని పిల్లలకు ఉపాధ్యాయుడు చెప్పాలన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న రవీందర్ ముదిరాజ్

ఎవరైనా వెళ్లి నీళ్లలో మునిగిపోతా ఉంటే లాగడానికి ప్రయత్నం చేయడానికి ముఖ్యంగా అక్కడ గట్టు పైనున్న వారు ఒక ధోతి గాని చున్ని గాని తాడు గాని అందించే ప్రయత్నం చేయాలన్నారు. లేదా జుట్టు పట్టి లాగాలన్నారు. ఈతరాని వారు దిగితే లాగడానికి ప్రయత్నం చేస్తే మిమ్మల్ని కూడా పట్టుకొని మునిగిపోయే ప్రమాదం ఉంటుందని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ఈ విషయమై 20 సంవత్సరాల పోరాటం మొదలు ఇప్పటివరకు కూడా ఎన్నో వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయమై ఇరు రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు, ముఖ్యమంత్రులు, పాఠ్యాంశాలు చేర్చే విధంగా ఉత్తర్వులు ఇస్తారని ముకుళిత హస్తములతో విజ్ఞప్తి చేశారు.

# తక్కువ ధరకే బంగారం పేరిట మోసం: నిందితుల అరెస్ట్

**సికింద్రాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ మోండ పోలీస్‌స్టేషణ్ పరిధిలో తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తామంటూ హరిరామ్ అనే వ్యాపారికి రాధేశ్యామ్ మద్యవర్తి డీల్ కుదిర్చాడు. అయితే రూ. డెబై లక్షల రుపాయలు హరిరామ్ సిద్దం చెసుకోని తన కార్యలయం ఉంచుకోగా, అతని వద్ద డబ్బు కాజేయలని రాధేశ్యామ్ వెసిన ప్లాన్‌కు వర్మ అనే గ్యాంగ్ స్కెచ్ వెసింది. పదెన్నిమిది మందితో పకడ్బందిగా స్కెచ్ వెసి డబ్బును ఎలా కాజేయలో ఆలోచన చెయగా కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న కేశవులను రంగంలోకి దింపి ఎస్‌ఓటి పోలీస్‌లమంటూ హరిరామ్ కార్యలయంలో తనిఖీ చెశారు. అక్కడ ఉన్నడబ్బును తీసుకోని కారులో వెళ్ళిపోగా.మరో ఇద్దరు వారి వెంట బైక్ పై కారును అనుసరిస్తూ వెళ్ళారు. అయితే అంతకు మందు పక్క ప్రాణళికగా ఒక బెకరిలో కూర్చుని మాట్లాడుకున్న వీరంత. బైక్ పై ఇద్దరు. కారులో నలుగురు వెళ్ళి డబ్బు తీసుకోని వచ్చాక డబ్బుతో పారిపోదం అని నిర్చయించుకోగా కిందకు వచ్చిన తరువాత డబ్బును బ్యాగు ను తీసుకోని బైక్ పై కంగరులో ఒకరు జూబ్లిబస్ స్టేషన్ మార్గంలో వెళ్ళిపోగా మరోక టీం కారులో ఎల్ బి నగర్ మార్గంలో వెళ్ళిపోయింది. అయితే వ్యాపరి ఇచ్చిన ఫిర్యాదుతో కారు నెంబరు ఆధారంగా కారును గుర్తించి పోలీసులు పట్టుకోగా వారి వద్ద డబ్బు లేదని తేలగా ఇక బైక్ పై వెళ్ళిన రాంబబుతో పాటు మరో వ్యక్తి


వివరాలను వెల్లడిస్తున్న డిసిపి

చెప్పిన సమాధనంతో అంత అవాక్కయ్యారు. రాంబాబు తో పాటుమరో వ్యక్తి బైక్ పై వెళుతున్న సమయంలో ఒక బ్యాచ్ వారిని అడ్డగించింది. అయితే వారు బైక్ ఫైనన్స్ రికవరీ ఎజెంట్లు కాగా బైక్ ఫైనాన్స్ కట్టలేదని బైక్ ను సీజ్ చెస్తున్నట్లు చెప్పారు. వారు కాస్తా కంగారు పడడంతో వారి బ్యాగు వాలకం చూసి అనుమానం కలిగిని రోషన్ వారిని తీసుకోని తిరుమలగిరి వరకు వెళ్ళాడు. అక్కడ తన సన్నిహిత మిగత రికవరీ టీంతో కలసి బ్యాగు తనిఖీ చేయగా లక్షల కోద్ది రుపాయలు ఉండడంతో వారిని పక్కకు తప్పించి బ్యాగుతో రికవరీ ఎజెంట్లంత ఉడయించారు. జవహర్ నగర్ వారి సోంత ప్రాంతనికి వెళ్ళిన తరువాత వారంత ఆ డబ్బును పంచేసుకోని కట్టవలసిన అప్పులు కట్టేసి, ఇంట్లో వారికి బంగారం కోనుగోలు చెసి ఇక పబ్ లలో డబ్బులు చల్లుతు ఎంజాయ్ చెయగా కీ రోల్‌గా వ్యవహరించిన రోషన్ గోవ వెళ్ళి ఎంజాయ్ చేశాడు. బైక్ రికవరీ ఎజెంట్లు బ్యాగుతో ఉడయించరాని అసలు దోంగలు పోలీసులకు వివరించడంతో ఇక నకిలీ పోలీస్ బ్యాచ్, స్కెచ్ వెసి బ్యాచ్ వారి నుంచి డబ్బు దోంగలించిన బ్యాచ్ మొత్తంగా పదహారు సభ్యులను ఆరెస్ట్ చెసి వారి వద్ద నుంచి 43 లక్షలు,59 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, జూన్ 24, ప్రభాతవార్త:** 11కేవీ వికాస్ ఫీడర్‌లో నేడు ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు వికాస్, సాయి కృష్ణజా హిల్స్, టెక్నోపోలిస్, మా విల్లాలు అలాగే 11sకేవీ వోల్వో ఫీడర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రేణుక యెల్లామ కాలనీ, బాచుపల్లి ఎస్‌సి కాలనీ, కౌసల్య కాలనీ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

**మయూరి నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో..**

11కేవీ కెటిఆర్ కాలనీ ఫీడర్‌లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు కెటిఆర్ కాలనీ, కెఎన్‌ఆర్ కాలనీ, బాలాజీనగర్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని నిజాంపేట్ ఏఈ తెలిపారు.

# సీసీ రోడ్డు పనులు తనిఖీ

**మెహదీపట్నం, జూన్ 24, ప్రభాత వార్త:** చారిత్రాత్మక గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి బోనాల ఉత్సవాలు రేపటినుండి ప్రారంభమవుతుండడంతో బోనాల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గోల్కొండ ఏరియాలో ఎక్కడ ఎలాంటి చిన్న సమస్యలున్నా వివిధ శాఖల అధికారులతో గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కొండెపూడి చంటి బాబు సమన్వయం చేస్తూ అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. పనులలో భాగంగా లంగర్ హౌస్ ప్రధాన రహదారుల వెంట సిసి రోడ్డు పనులు జరుగుతుండడంతో మంగళవారం కార్వాన్ 13 సర్కిల్ డిప్యూటీ కమిషనర్, శశిరేఖ జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పనులను పరిశీలించారు. నాణ్యతతో కూడిన పనులను వేగవంతంగా చేస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. బోనాల ప్రారంభం నాటికి పనులన్నీ పూర్తి కావాలన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల చంద్రశేఖర్, బిజ్జ దుర్గాప్రసాద్, గౌని సంతోష్ గౌడ్, దూసరి వివేక్ గౌడ్ జిహెచ్‌ఎంసి సిబ్బంది ఉన్నారు.


సిసి రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న డిసి

# ఇరాన్‌పై అమెరికా దాడులకు వామపక్షాల నిరసన

**సైఫాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో తనకు ఉన్న ఆర్థిక బలాన్ని అసరాగా చేసుకుని ప్రపంచదేశాలను మూడవ ప్రపంచ యుద్ధం వైపు నెట్టి వేస్తుందని వామపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. ఇంత కాలం పరోక్షపాత్ర పోషిస్తూ వివిధ దేశాల మధ్య యుద్ధాలను సృష్టించిన అమెరికా ఇప్పుడు ప్రత్యక్షంగా ఇరాన్‌పై దాడికి తెగబడటం గర్హనీయమని నాయకులు చెప్పారు. ఇరాన్‌పై అమెరికా దాడులను నిరసిస్తూ రాష్ట్ర వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం నారాయణగూడలోని వైఎంసిఏ వద్ద ఆనేక మంది నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సామ్రాజ్యవాద కాంక్షతో ప్రపంచాన్ని 3వ యుద్ధంవైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే రష్యా ఉక్రేయిన్ మధ్య యుద్ధాన్ని పరోక్షంగా ప్రోత్సహించిన ట్రంప్ ఇటీవల వరకు పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిచేసేలా చేయగా తాజాగా ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధానికి పుర్చిగోల్పడంమే కాకుండా అణాయుధాల పేరుతో అమెరికా ఇరాన్ శక్తివంతమైన బాంబుల వర్షం కురిపించడం దుర్మార్గమన్నారు. మన ప్రధాని నరేంద్రమోదీ ప్రాణ స్నేహితుడైన ట్రంప్ ప్రపంచాని న్ మూడవ యుద్ధంవైపు తీసుకువెళుతన్నా కూడా ఆయన నోరుమెదపలేదని విమర్శించారు. అమెరికా యుద్ధకాంక్షకు వ్యతిరేకంగా తక్షణమే మోదీ తన గళాన్ని వినిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్రకార్యదర్శి జాన్‌వెస్లి మాట్లాడుతూ అమెరికా ప్రపంచ దేశాలపైఅధిపత్యాన్ని చెలాయించేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ దేశాల మధ్య యుద్ధానికి అజ్యం పోయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐరాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు వి.ఎస్.బోస్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి, డిజి నరసింహా రావు, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని వెంకటేశ్వరావు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


వైఎంసిఎ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

# తెలంగాణ యువకుడికి 'మిస్టర్ ఇండియా' టైటిల్



**సైఫాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహబూబ్‌నగర్ జిల్లా నవపేట మండలం ధర్పల్లి గ్రామానికి చెందిన యువకుడు రాకేష్ ఆర్నె 'మిస్టర్ ఇండియా-2025' టైటిల్‌ను సాధించి,రాష్ట్రాన్ని గర్వపడేలా చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల గోవాలో జరిగిన మిస్టర్ ఇండియా పోటీలలో తనతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వచ్చి యువత పోటీ పడిందని, అయితే తాను పడ్డ కష్టానికి ఫలితంగా మిస్టర్ ఇండియా టైటిల్‌ను సొంతం చేసుకున్నానని చెప్పారు. ఈ విజయానికి మూలకారణం నా నిరంతర కృషి, శ్రమ, కుటుంబం, మి త్రుల మద్దతు, నా ఫిట్‌నెస్, ఆత్మవిశ్వాసమేనని తెలిపారు. నాలక్ష్యం త్వరలో జరగనున్న 'మిస్టర్ ఎలైట్ గ్లోబల్' పోటీలో భారతదేశంల తరపున ప్రాతనిధ్యం వహించి, టైటిల్ సాధించడమేనన్నారు. తెలంగాణ నుంచి ప్రపంచవేదికపైన భారత జెండాను అవిష్కరించడమే తన అశయమని రాకేష్ తెలిపారు, ఈ మేరకు పోటీలలో పాల్గొనేందకు ఎంపికైనట్లు చెప్పారు.

# జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచాలి

**సైఫాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పెరిగిన ఎస్సీ జనాభకు అనుగుణంగా రిజర్వేషన్‌ల శాతాన్ని 15 నుంచి 20కి పెంచాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. అతి తక్కువ జనాభా ఉన్న అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్‌లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం జనాభా ఎక్కువగా ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్ శాతాన్ని ఎందుకు పెంచదని ఆయన ప్రశ్నించారు. ఈమేరకు మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద కొంపల్లికి చెందిన సినీయర్ నాయకురాలు కోరుట్ల లలితను మాల మహానాడు మహిళా విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆయన నియామకపత్రాన్ని అందించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో కులగణన చేపట్టి ఎస్సీల జనాభా ప్రకారం రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సరళ, నాయకులు రాజేష్‌కాంబ్లే, శాంతయ్య, రమేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.


లలితకు నియామకపత్రాన్ని అందిస్తున్న జి.చెన్నయ్య

# హైకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలి

**సైఫాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** హైకోర్టు తీర్పు ప్రకారం హిందీ స్కూల్ అసిస్టెంట్లుగా ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించి అదుకోవాలని బాధితులు సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. టిఆర్టి 2017 అక్టోబరు 21న నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం హిందీ అసిస్టెంట్లు ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని, హిందీ ప్రచార సభ ప్రదానం చేసే గ్రాడ్యుయేట్‌తో సమానం కాని విద్యావన్, బిఎడ్‌తో సమానం కాని శిక్షక్ ప్రశిక్షిన్ (టీచర్ ట్రైనింగ్) లాంటి అర్హతలను తొలగించిందని బాధితులు నసీమ్ బేగం, ఖాదర్‌భాషా, ఎండి హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు. 1:3 సర్టిఫికేషన్ వెరిఫికేషన్‌లో బిఎడ్‌తో సమానం కాని శిక్షక్ ప్రశిక్షిన్. గ్రాడ్యుయేట్‌తో సమానం కాని విద్వాన్ సర్టిఫికేట్‌తో పోస్ట్ గ్రాడ్యుయేట్ హిందీ అభ్యర్థులను సెలక్ట్ చేయడం వల్ల నోటి ఫికేషన్ ప్రకారం అన్ని అర్హతలు ఉండి మేరిట్ ప్రకారం ఉద్యోగాలు దక్కకపోవడంతో హైకోర్టును అశ్రయించామన్నారు. 2024లో ఫిబ్రవరి 24న హైకోర్టు తమ ముగ్గురికి ఉద్యోగాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని, తీర్పు వచ్చి 16 నెలలు గడిచినా టిజిపిఎస్సీ అధికారులు చుట్టు తిరిగినా మెరిట్‌లో లేరనే సాకులు చెపుతున్నారని ఆరోపించారు. అధికారుల తప్పిదాలవల్లనే మేరిట్‌లో లేక తాము హైకోర్టును అశ్రయించామని, హైకోర్టు తీర్పును కూడా అధికారులు లెక్కచేయడం లేదని చెప్పారు. ఈ విషయంలో సిఎం జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నిరుద్యోగ యువతకు ఉచితంగా డేటా ఇంజినీరింగ్ కోర్సు

**సైఫాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతకోసం శ్రీసత్యసాయి స్కిల్ డవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఉచిత డెటా ఇంజనీరింగ్ కోర్సును అందిస్తున్నామని శ్రీసత్యసాయి సేవా సంస్థ ప్రకటించింది. ఈ కోర్సులకు 2022-25 సంవత్సరాల మధ్య బిఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ పూర్తి చేసిన పట్ట భద్రులు అర్హులని మంగళవారం నాడిక్కడ ఏర్పాలు చేసిన విలేకరుల సమావేశంలో సేవా సంస్థ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్‌గంటి సోమశేఖర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు బెసిక్, అడ్వాన్స్‌డ్‌పైథాన్, ఎస్‌క్యూఎల్, తరగతులు హైదరాబాద్‌లోని శ్రీసత్యసాయి స్కిల్ సెంటర్‌లో అన్‌లైన్‌లో జరుగుతాయని, కోర్సు పూర్తి అయిన తరువాత ప్లెస్‌మెంట్ సహాయం కూడా అందిస్తామని, అసక్తిగలవారు పూర్తి వివరాలకు ఈసెల్ నెంబరు 9052372023లో సంప్రదించాలని ఆయన కోరారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**కంటోన్మెంట్,జూన్ 24 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 1వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో నెల కొన్న సమస్యలను సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికితెచ్చి సమస్యలుపరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం ఆయన లక్ష్మి నర్సింహ్మా కాలనీలో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తా: ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,జూన్ 24 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం 8వ వార్డు బొల్లారంలోని హోలీ ట్రినీటి చర్చి నుంచి ఆర్మీ కంపౌండ్ వరకు 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చింతల వేణు గోపాల్ రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయ ప్రకాశ్, నాయకులు బాల్‌రాజ్, ఖదీర్ వన్, నర హరి, ప్రేమ్, కిరణ్, ముఖేశ్ పాల్గొన్నారు.

## ఒలింపిక్ రన్‌ను ప్రారంభించిన సిఈఓ మధుకర్ నాయక్

**కంటోన్మెంట్,జూన్ 24 ప్రభాతవార్త:** గత 30 సంవత్సరాల నుంచి కంటోన్మెంట్ నుంచి ఒలింపిక్ రన్ నిర్వహిస్తున్నామని రన్ క్రీడాకారులకు స్ఫూర్తినికలిగిస్తుందని కంటోన్మెంట్‌బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఛీఫ్ ప్యాట్రన్‌జంపన ప్రతాప్‌తెలిపారు. సికింద్రాబాద్ జింఖానా మైదానం నుంచి ఎల్బీస్టేడియం వరకు నిర్వహించిన ఒలింపిక్ జ్యోతిని వెలిగించి రన్ ప్రారంభించారు. స్పోర్ట్స్ అధికారి సుధాకర్, మాస్టర్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ ప్రతినిధులు మర్రి లక్ష్మారెడ్డి, ప్రభుకుమార్‌గౌడ్, సత్యనారాయణ, జయరాజ్, జగదీశ్, సాయిబాబా యాదవ్‌లు పాల్గొన్నారు.

# యథార్థ సంఘటనల ప్రతిరూపం 27వ మైలురాయి నాటకం

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**

**రవీంద్రభారతి, జూన్ 24 ప్రభాతవార్త:** నిజం గెలుస్తుందన్న మాట నిజమేనైనా గెలిచేదంతా నిజం కాదనే ప్రధానాంశంగా వ్రాయబడిన 27వ మైలురాయి నాటకం 1993లో జరిగిన యదార్థ సంఘటనల ప్రతిరూపమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి తెలిపారు. న్యాయవాదులు తమ దగ్గరకు వచ్చిన అడ్డమైన కేసులు, సమాజానికి కీడుచేసే కేసులను వాదించకుండా ఉండడమే ఉత్తమం అనే అంశంపై వ్రాయబడ్డ నాటకం ఈ 27వ మైలురాయి అని వివరించారు. ప్రతీనెలా నాటకం.. ప్రేక్షకుడికి వినోదం, నటుడికి ఆనందం.. అదే మాబాట మాటనే ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో గురువారం రాత్రి 6.45గంటల నుండి పి.టి.మాధవ్ రచన; రౌతు వాసు దేవరావు దర్శకత్వంలో యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ విజయవాడ వారి సమర్పణలో ఈ 27వ మైలురాయి సందేశాత్మక నాటకం ప్రదర్శింపబడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రధాన పాత్రల్లో నటరాజ్, సురభి ప్రభావతి, జాహ్నవి, పవన్‌కుమార్, వాసు, కిరణ్, వరప్రసాద్, మోహిత్ తదితరులు ఆయా పాత్రల్లో నటిస్తున్న ఈ నాటక ప్రదర్శనకు అధికసంఖ్యలో నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఆస్వాదించి విజయవంతం చేయాలని డా. కె.వి.రమణాచారి కోరారు.

# రోడ్డు ఆక్రమణలపై హైడ్రా కొరడా

**దుండిగల్, నిజాంపేట, జూన్ 24 ప్రభాతవార్త:** గేటెడ్ కమ్యూనిటీల పేరుతో రోడ్లకు అడ్డంగా నిర్మించిన ప్రహారీలను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. కూల్చివేతలతో కాలనీ వాసులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెల కొంది. హైడ్రా బృందంతో పాటు దుండిగల్ పోలీసులు ఆందోళనకారులను కట్టడి చేయడంతో కూల్చివేతలు పూర్తి చేసి రోడ్లపై రాకపోకలు కొనసాగేలా చేశారు. బాచుపల్లి పరిధిలోని ప్రణీత్ అంటిలియా, మల్లంపేట పరిధిలోని హైరైజ్ విల్లాస్ పేరుతో కొంతకాలం క్రితం ఇండిపెండెంట్ ఇండ్ల నిర్మాణం చేసి విక్రయించారు. గేటెడ్ కమ్యూనిటీలు కాకపోవడంతో స్థానికులు కాలనీలలో రహదారుల గుండా రాకపోకలు కొనసాగించేవారు. కొంతకాలం తరువాత ఆయా కాలనీవాసులు చుట్టూ ప్రహారీలు నిర్మించి రాకపోకలను అడ్డుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రహదారులను అడ్డగిస్తూ నిర్మాణం చేయడంపై స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకపోవడంతో హైడ్రాను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కొద్దిరోజుల కిందట సందర్శించిన హైడ్రా అధికారులు ఆయా కాలనీలకు సంబంధించిన లేఅవుట్‌లను పరిశీలించి గేటెడ్ కమ్యూనిటీలు కావని నిర్ధారణకువచ్చారు. మంగళవారం సదరు కాలనీలకు చేరుకున్న హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టి రోడ్డు ఆక్రమణలను తొలగించారు. అదేవిధంగా మల్లంపేట కెవిఆర్‌వ్యాలీరోడ్డుకుఅడ్డంగా ఏర్పాటుచేసిన గేటు తొలగించారు.


హైరైజ్ విల్లాలో ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

**కాలనీవాసుల ఆగ్రహం..**
**స్థానికుల హర్షం...**

హైడ్రా అధికారులు రోడ్ల ఆక్రమణలను తొలగించేందుకు ఆయా కాలనీల వద్దకు చేరుకోగానే కాలనీవాసులు ఆందోళన దిగారు. మేము గేటెడ్ కమ్యూనిటీ అని కొనుగోలు చేశామని, ఇప్పుడు రహదారుల వద్ద ప్రహారీని తొలగిస్తే మా భద్రత పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తూ ఆగ్రహించారు. వారికి అధికారులు నిబంధనల మేరకు చేస్తున్నాము అని నచ్చజెప్పే ప్రయత్నం చేసిన ఆందోళన చేపట్టడంతో పోలీసులు వారిని కట్టడి చేయడంతో హైడ్రా కూల్చివేతలు పూర్తి చేశారు. కాగా రహదారులను అడ్డుగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా తొలగించడ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీలు ఏర్పడిన కొంతకాలం వరకు ఆయా కాలనీల నుండి రాకపోకలు సజావుగా జరిగేవని, తరువాత రోడ్లకు అడ్డంగా నిర్మాణాలు చేపట్టడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడినట్లు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు మా సమ్యను పట్టించుకోలేదని, హైడ్రా అధికారులు వెంటనేస్పందించి సమస్యను పరిష్కరించారని సంతోషం వ్యక్తం చేశారు. హైడ్రా చర్యలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## సదాశివపేట పెద్దమఠంలో పూజలు



సదాశివపేట పెద్దమఠంలో పూజలు చేస్తున్న భక్తులు

**సదాశివపేట, జూన్ 24, ప్రభాతవార్త:**
సదాశివపేటలోని పెద్దమఠంలో లింగంస్వామి మహాశివునికి ప్రత్యేకపూజలు చేశారు. ప్రతినెల మాసశివరాత్రికి ప్రత్యేకంగా పూజలు భజన కార్యక్రమం అన్నప్రసాదం ఉంటుందని ఆయన తెలిపారు ఈరోజు ఆ మహా శివునికి పూజలుచేయడం వలన సకలఅష్టైశ్వర్యాలు కలుగుతాయని ఆయన అన్నారు. ఈమహత్కార్యంలో సదాశివపేట మున్సిపల్ వైస్‌చైర్మన్ విశ్వనాథం, వీరశైవ లింగయత్ బసవేశ్వర మందిరం అధ్యక్షుడు గందిగా బసవరాజ్, గడిమైసమ్మమందిరం పూజారి నాగేష్‌స్వామి, మహేష్‌స్వామి, శివకోటయ్యస్వామి, వీరమహేందర్, దేశెట్టి శేఖర్, క్యాసారం సంగీత, శివలీల, వీరమణి భక్తులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అడ్మిషన్ల భర్తీకి ఆమోదంపట్ల హర్షం

**-ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**



చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

**హుస్నాబాద్ రూరల్, జూన్ 24, ప్రభాతవార్త:**
రాష్ట్రరవాణా, బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలతోపాటు కరీంనగర్‌లో లా కళాశాలు మంజూరైన విషయం తెలిసిందే. అయితే మంగళవారం మంజూరైన ఈకళాశాలలలో ఈవిద్యాసంవత్సరం నుండే అడ్మిషన్లు తీసుకునేందుకు కేబినెట్ ఆమోదంతెలిపింది. హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్, కరీంనగర్‌లో లా కళాశాలలలో అడ్మిషన్లు తీసుకోవచ్చని మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం పట్ల ఎన్ఎస్‌యుఐ నాయకులు పట్టణంలోని పాలిటెక్నిక్ విద్యార్థులతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు కూన విశ్వతేజ, ఎన్ఎస్‌యుఐ నిజాంకాలేజ్ ఉపాధ్యక్షులు పున్న రంజిత్, పట్టణ ఉపాధ్యక్షులు రాకేష్‌తోపాటు రమణారెడ్డి, రాహుల్, వికాస్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్ బదిలీ

**-నూతన మున్సిపల్ కమిషనర్‌గా డి.సుభాష్‌రావు నియామకం**

**జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:**
మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా గతంలో పనిచేసిన డి.సుభాష్‌రావు తిరిగి కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ టికె శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. డి.సుభాష్‌రావు గతంలో రెండుసార్లు జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశారు. మొదటిసారి అవినీతి కేసులో ఎసిబికి పట్టుబడి సస్పెండ్ అయ్యారు. అనంతరం తిరిగి జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. అనంతరం జిహెచ్ఎంసిలో డిప్యూటీకమిషనర్‌గా బదిలీపై తిరిగి జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇలా తిరిగి ఒకేస్థానంలో నాలుగుసార్లు కమిషనర్‌గా పనిచేసినవ్యక్తిగా డి.సుభాష్‌రావు రికార్డుల్లోకి ఎక్కారు. ఇంతవరకు కమిషనర్‌గా పనిచేసిన ఉమామహేశ్వరరావు మున్సిపల్‌శాఖ హెడ్‌ఆఫీస్‌లో రిపోర్ట్‌చేయాలని ఆదేశించారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



ఆత్మకూర్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు

**సదాశివపేట, జూన్ 24, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా సదాశివపేట మండలం ఆత్మకూరు జడ్పి హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో మంగళవారం మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి తహసీల్దార్ సరస్వతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. అనంతరం సుమారు 50 పళ్ళ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, గ్రావయువత తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-రైతుల ఖాతాల్లో రూ.9వేల కోట్ల రైతుభరోసా డబ్బులు జమ**
**-మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్**



రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గజ్వేల్, జూన్ 24, ప్రభాతవార్త:**
రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్, ఆత్మకమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధానకార్యదర్శి నక్క రాములుగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని రైతువేదిక వద్ద సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుభరోసా ద్వారా 70 లక్షల మంది రైతన్నలకు రూ.9వేల కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మైనార్టీ మాజీఅధ్యక్షుడు సమీర్, గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, మైనార్టీ మండల మాజీ అధ్యక్షుడు అజ్గర్, మండల యాదవసంఘం అధ్యక్షుడు కొనమైన కన్నాయాదవ్, గుండు లక్ష్మణ్, కొల్లూరు సత్యం, పెర్క నాగరాజు, దయ్యాల యాదగిరి, గాడిపల్లి శ్రీనివాస్, జూపల్లి లక్ష్మణ్, ఆంజనేయులుయాదవ్, మల్లేశం, చంద్రయ్య, అరుణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో రైతు భరోసా సంబరాలు

**-రాష్ట్రవ్యాప్తంగా 9రోజులలో 9000 కోట్ల నిధుల జమ**



బాణాసంచా పేలుస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గుమ్మడిదల, జూన్ 24, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో రైతు భరోసా నిధుల పంపిణీ సందర్భంగా రైతు భరోసా సంబరాలు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఆత్మకమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు, రైతులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 9రోజుల వ్యవధిలో 9000 కోట్ల రూపాయల రైతుభరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమచేయడం దేశవ్యాప్తంగా గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు. గుమ్మడిదల మండలంలో సుమారు 6500మంది రైతులు ఉన్నారు. వారిలో 90శాతంమంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందారని తెలిపారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే లబ్ది పొందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో తమ ప్రభుత్వహయాంలో రైతులకు పెద్దపీట వేస్తూ అంచలంచలుగా అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన సలహాలు సూచనలు వీక్షి ంచారు. కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపిపి మద్ది వీరారెడ్డి, బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయకమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, దోమడుగు మాజీ ఎంపిటిసి గోవర్ధన్‌గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షుడు బిక్షపతి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజార్, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణగౌడ్, మాజీ రైతుసంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రైతు సహకార సంఘం అధ్యక్షుడు నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు తులసీదాస్, జయశంకర్ గౌడ్, పడమటి లక్ష్మారెడ్డి, మైపాల్‌రెడ్డి, బిక్షపతి రెడ్డి, కావలి శంకర్‌యాదవ్, సురభి కుమార్‌గౌడ్ సరెడ్డిగారి జైపాల్‌రెడ్డి, ఆకుల ఆంజనేయులు, ఇప్ప వినోద్, మండల కాంగ్రెస్ నాయకులు,

## రైతుల సంక్షేమమే రేవంత్‌రెడ్డి సర్కారు ధ్యేయం

**-సిద్దిపేట పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అత్తు**



రైతులతోకలిసి పంటపొలంలో రైతుసంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్ధిపేట రూరల్, జూన్ 24, ప్రభాతవార్త:**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయమని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ఇమామ్(అత్తు) అన్నారు. టిపిసిసి ఆదేశాల మేరకు మంగళవారం నర్సాపూర్‌లో పట్టణ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పంట పెట్టుబడి కింద రైతుభరోసా అందించినందులకు హర్షం వ్యక్తంచేస్తూ టపాసులు పేల్చి పంటపొలంలో రైతులతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎండి.ఇమామ్(అత్తు) మాట్లాడుతూ ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీమేరకు సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు రైతులకు పంట పెట్టుబడి సహాయం కింద ఎకరాకు రూ.6వేల చొప్పున రైతుభరోసా అందించారని తెలిపారు. రైతులకు, ప్రజలకు, మహిళలకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నెరవేర్చడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి బిఆర్‌ఎస్‌నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీనాయకులు గయాజుద్దీన్, అలకుంట మహేందర్, అర్షద్ హుస్సేన్, మధు, నజ్జు, కావేరి పద్మారెడ్డి, రాజ్‌రెడ్డి, శ్రీకాంత్, ఫయాజ్, సలీం, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రైతుల సంబరాలు



రైతువేదికలో వీడియోను వీక్షిస్తున్న కాంగ్రెస్ నాయకులు, రైతులు

**మర్కుక్, జూన్ 24, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం పిలుపు మేరకు మండలకేంద్రాల్లోని రైతు వేదికల్లో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రైతులతో కలిసి రైతుభరోసా సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి రాష్ట్ర సచివాలయం ఎదుట నిర్వహించిన సంబరాల్లో ముఖ్యమంత్రి మాట్లాడిన వీడియోను వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ర్యాకం యాదగిరి, పత్తి నర్సింలు, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన బిఆర్‌ఎస్ నాయకులు

**చేర్యాల, జూన్ 24,, ప్రభాతవార్త:**
ఇటీవల గాయపడిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో చేర్యాల మండల బిఆర్‌ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి, నాలుగు మండలాల యూత్ ఇంచార్జీ శివగారి అంజయ్య, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ కొంగరి గిరిధర్, యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి ఉన్నారు.

## స్వచ్ఛతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**-మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్**



శ్రమదానం కార్యక్రమంలో చెత్తను తొలగిస్తున్న అధికారులు

**హుస్నాబాద్ రూరల్, జూన్ 24, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతగా ఉంచేందుకు పట్టణ ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. మంగళవారం రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు 100రోజుల యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా పట్టణంలోని ఎల్లమ్మతల్లి దేవాలయం వద్ద ఉన్న షీ టాయిలెట్స్ వద్ద శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలసి టాయిలెట్స్‌తో పాటు చుట్టుపక్కల చెత్తను తొలగించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ పబ్లిక్ టాయిలెట్స్ వాడుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయవద్దన్నారు. చెత్తను ఇళ్లలోనే వేరుచేస్తూ తడి, పొడిచెత్తలను వచ్చే వాహనాలకు అందించాలన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డు ఆఫీసర్లతోపాటు తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం..

**-ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి**



మొక్కలు నాటుతున్న ఎస్సై భరత్‌కుమార్‌రెడ్డి

**కొండాపూర్, జూన్ 24, ప్రభాతవార్త:**
మండల కేంద్రం కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ.భరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంవల్ల ఎన్నోనష్టాలు కలుగుతాయన్నారు. శారీరక, మానసిక, సామాజిక, ఆర్థికరంగాల్లో తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. కుటుంబసభ్యులతో సంబంధాలు చెడిపోవడం నేరస్థులుగా మారడం, విద్య, ఉద్యోగాలు కోల్పోవడం వంటి సమస్యలు కలుగుతాయన్నారు. అదేవిధంగా సైబర్ నేరగాల నుండి కాపాడుకోవాలని మీకు వచ్చిన లింకులను ఓపెన్ చేసి ఓటిపి లాంటిది ఎవరన్నా అడిగితే చెప్పకూడదని గుర్తుచేశారు. అనంతరం అధికారులు, గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**చేర్యాల, జూన్ 24, ప్రభాతవార్త:**
రైతుభరోసా సంబరాల్లో భాగంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వ్యవసాయ మార్కెట్‌కమిటీ హాల్ ఆవరణలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. రైతులకు ఇచ్చినమాట ప్రకారం అరవై ఏడు లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.8,284 కోట్ల రూపాయలను ప్రభుత్వం జమ చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కొమ్మురవి, దాసరి శ్రీకాంత్, నల్లనాగుల శ్వేత వెంకటన్న, పూర్మ ఆగంరెడ్డి, మంజె మల్లేశం, ఆడెపు చంద్రయ్య, మంచాల చిరంజీవులు, తడక లింగం, చెవిటి లింగం, ఆడెపు నరేందర్, అల్లం శ్రీనివాస్,అందె నానిబాబు, అంబాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు రాజకీయాలు చేస్తే సహించం

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొనమైన కన్నాయాదవ్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కన్నాయాదవ్

**గజ్వేల్, జూన్ 24, ప్రభాతవార్త:**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు గజ్వేల్ నియోజకవర్గ రాజకీయాలతో ఎలాంటి సంబంధంలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొనమైన కన్నాయాదవ్, సిద్దిపేట జిల్లా మాజీ మైనార్టీ అధ్యక్షుడు సమీర్‌లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో మైనంపల్లి హనుమంతరావు గ్రూపురాజకీయాలు చేస్తున్నారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ పుంజుకుంటుందని, గజ్వేల్ నియోజకవర్గంలో మైనంపల్లి హనుమంతరావు పర్యటించి కాంగ్రెస్‌పార్టీ బలోపేతాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మైనంపల్లి హనుమంతరావుకు రెండు కాన్సిటెన్సీలు ఉన్నాయని, వాటిని బలోపేతం చేసుకోవాలన్నారు. గజ్వేల్ రాజకీయాల్లో బయటవ్యక్తులు ఎవరు తలదూర్చినా ఊరుకోమని హెచ్చరించారు. మైనంపల్లి హనుమంతరావు కొంతమందిని వెంటవేసుకొని గజ్వేల్‌లో కోవర్టు రాజకీయాలు చేస్తున్నారని, మైనంపల్లి అనుచరులు నర్సారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి నుండి తొలగించాలని అనడం సరైందికాదని హెచ్చరించారు. నర్సారెడ్డితోనే గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతంగా ఉందన్నారు. తూంకుంట నర్సారెడ్డి తన సొంతడబ్బు ఖర్చుపెట్టి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారన్నారు. గజ్వేల్‌లో మైనంపల్లి అడుగుపెట్టి కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. ఎంపి ఎన్నికల్లో నీలం మధు ఓటమికి కారణం మైనంపల్లి హనుమంతరావు అని, ఇకనైనా కోవర్టు రాజకీయాలు బంద్‌చేసి మల్కాజిగిరి, మెదక్‌లో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, బిసిసెల్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, పెర్క నాగరాజు,మహంకాళి చంద్రయ్య, దయ్యాల యాదగిరి, అరుణ్, ఆంజనేయులు యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనది

**-హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్**



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ తోట మహేష్

**హుస్నాబాద్ రూరల్, జూన్ 24, ప్రభాతవార్త:**
జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పొట్లపల్లి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి హాజరైన సిఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధనకు ప్రయత్నాలు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి వారికి ఉన్న హక్కులను చట్టాలను గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు మహిళలను ఉద్దేశపూర్వకంగా వెంబడించినా, ఇబ్బందులకుగురిచేసినా 100, 8712667434 నంబర్లకు సంప్రతించి పోలీసుల సహకారం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, ఎఎస్ఐ మల్లేశం, షీటీమ్ బృందం సదయ్య, ప్రశాంతి, స్వప్న, కృష్ణ, రాజ్‌కుమార్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## వ్యవసాయం దండుగ కాదు...పండగ

**-రైతుభరోసా విజయోత్సవసభలో మాజీమంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్**



సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న ఎ.చంద్రశేఖర్

**జహీరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం దండగ కాదని పండగ అని మాజీ మంత్రి, నియోజకవర్గం కాంగ్రెస్‌ఇంచార్జి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్‌కల్ మండలంలోని ముంగి చౌరస్తావద్ద నిర్వహించిన రైతునేస్తం, రైతుభరోసా విజయోత్సవ సభలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు రైతుల ఖాతాలో విడుదల చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ మండలంలోని రైతులు, పార్టీ నాయకులతో కలసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి, డిసిసి ప్రధానకార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు సామెల్, పిఎసెస్ చైర్మన్లు సిద్ధిలింగయ్యస్వామి, జగనాథ్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి గౌసొద్దీన్, మాజీఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, యువజనకాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్‌గౌడ్, కాంగ్రెసనాయకులు హుగ్గెల్లి రాములు పాల్గొన్నారు.

## టూర్స్, ట్రావెల్స్ బస్సు ఓనర్స్ సభ్యత్వ నమోదు



సభ్యత్వనమోదులో టూర్స్,ట్రావెల్స్ బస్సుఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

**గజ్వేల్, జూన్ 24, ప్రభాతవార్త:**
తెలంగాణ టూర్స్, ట్రావెల్స్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌తో పాటు దుబ్బాక, హుస్నాబాద్, సిద్దిపేటల్లో ఉన్న టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సుల యజమానులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 12సీటర్‌నుండి 50సీటర్‌వరకు ఇందులో సభ్యత్వం ఉంటుందని, యూనియన్‌లో సభ్యత్వం కోసం రూ.500 రుసుము చెల్లించాలన్నారు. కులాలు, మతాలకు, రాజకీయాలకు సంబంధం లేకుండా మా యూనియన్ పనిచేస్తుందని తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణం వెంటనే చేయాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, జూన్ 24, ప్రభాతవార్త:**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 9,10 వార్డులకు మంజూరైన సిసి రోడ్లను వెంటనే నిర్మించాలని బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్‌కార్ నర్సింగరావు అన్నారు. మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యకు కాలనీప్రజలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ 9వ వార్డులో నుండి 10వ వార్డు నుండి ఎస్సికాలనీకి పోవు సిసిరోడ్డు నిర్మాణానికి గతంలో నిధులు మంజూరు అయినప్పటికీ రోడ్డు నిర్మించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మెయిన్ రోడ్డు నుండి వస్తుండగా పాత మార్కెట్ వద్ద రోడ్డు వెడల్పు చాలాచిన్నదిగా ఉన్నందున ప్రజల రాకపోకలకు ఇబ్బం దులు కలుగుతున్నాయని, రోడ్డును కొంచెం వెడల్పుగా చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు మనోహర్, ఉప్పల శ్రీనివాస్, నర్సింలు, నాయిని రాములు, మేర శ్రీనివాస్, మల్లారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ కార్యక్రమం

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 24, ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. అందులోభాగంగా మంగళవారం రామాయంపేట జూనియర్ కళాశాలలో జిల్లా బాలలపరిరక్షణవిభాగం సిబ్బంది మధుకర్, గంగాధర్‌ల ఆధర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో మత్తు పదార్థాలవలనకలిగే అనర్థాలగురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. నషాముక్త్‌భారత్ పోస్టర్‌ను కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో రామాయంపేట జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మల్లేశం, లెక్చరర్ బాలగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధికి మెరుగైన చికిత్స

**డాక్టర్.అమూల్య ప్రియదర్శిని**



ఈర్లపల్లి గ్రామంలో క్యాంపు నిర్వహిస్తున్న వైద్యులు

**దౌల్తాబాద్, జూన్ 24,ప్రభాతవార్త:** క్షయవ్యాధి గ్రస్తులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని దౌల్తాబాద్ పిహెచ్‌సి వైద్యాధికారిణిడాక్టర్.అమూల్య ప్రియదర్శిని అన్నారు. మంగళవారంరోజుదౌల్తాబాద్‌మండలంలోని ఈర్లపల్లి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో క్యాంప్ నిర్వహించారు.దౌల్తాబాద్ పిహెచ్‌సి వైద్యాదికారిని అమూల్య ప్రియదర్శిని ఆద్వర్యంలో టిబి ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ క్యాంప్‌లో 160 మందిని పరీక్షించగా 15 మందిక్షయ వ్యాధి లక్షణాలు వున్నవారికి కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపిఎక్స్-రేపరీక్షలుచేయడంజరిగిందని తెలిపారు.డాక్టర్ సౌమ్య, సూపర్ వైజర్‌రఫీ,ఎంఎల్‌హెచ్‌పిమాధవి, ఎస్‌టీఎస్ రాహత్, ఎల్‌టి శ్రీధర్,ఎఎన్‌ఎంలు మంజుల, అనురాధ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

**ఆమనగల్లు,జూన్24, ప్రభాతవార్త:** అత్తింటి వారి వరకట్నం వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఒకటి ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. భర్తతోపాటు అతని కుటుంబసభ్యుల వేధింపులు భరించలేని ఆమె పెట్రోల్‌తో ఆత్మహత్యకు పాల్పడి తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చేరిన ఆమె చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. తండ్రి దేవ్య ఫిర్యాదు మేరకు ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్సై బి. వెంకటేశ్ పూర్తి వివరాలు వెళ్ళడిస్తూ ఆమనగల్లు మండలం మేడిగడ్డ గ్రామానికి చెందిన వడ్యావత్ గోపితో తలకొండపల్లి మండలం గౌరిపల్లితండాకు చెందిన కేతావత్ మధుతో మూడేళ్ళ క్రితం వివాహం అయిందన్నారు. వీరికి ఇద్దరు సంతానం కూడా ఉన్నారు. కాగా గతకొంతకాలంగా గోపితో పాటు అతని కుటుంబసభ్యులు తరచూ మధును వరకట్నం తీసుకురావాలని వేధింపులు మొదలుపెట్టినట్లు ఎస్సై వెంకటేశ్ వివరించారు. వీరి వేధింపులు భరించలేని మధు ఈనెల 23న పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. దీంతో తీవ్రంగా కాలిపోయిన ఆమెను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న మధు చివరికి తుదిశ్వాస విడిచిందని ఎస్సై వెంకటేశ్ తెలిపారు. మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

### వ్యాధులపై అవగాహన కల్పించుకోవాలి

**జిల్లా టిబి అధికారి రవీంద్ర**

**దోమ. జూన్24 ప్రభాతవార్త** :క్షయ,రక్తపోటు,మదుమేహం వ్యాదులపై ప్రతిఒక్కరు అవగాహన కల్పించుకోవాలనివికారాబాద్‌జిల్లా టిబి అదికారి రవీంద్రయాదవ్‌అన్నారు.మంగళవారంనాడుదోమ మండల పరిదిలోని దిర్సంపల్లిసబ్‌సెంటర్‌లోనిబడెంపల్లి, కొండాయపల్లి, గంజిపల్లి, దిర్సంపల్లిగ్రామాలలో వ్యాదులపై టిబిముక్తాఅబియాన్ కార్యక్రమములో అవగాహన కల్పించారు.ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ దగ్గు దమ్ముతో 15 రోజులు బాదపడేవారు బరవుతగ్గడం,జ్వరం ఆయాసం ఉన్నవారు తప్పనిసరిగా తెమడలపరిక్షలు ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు.పరిక్షల అనంతరం వ్యాది నిర్దారణ జరిగితేఉచితంగా మందులు అందించడముతోపాటు నెలకు 1000 రూపాయలుఅందించడము జరుగుతందనిఅన్నారు.ప్రజలకు అవగాహన కల్పించి నిర్వహించి 77మందిలో 20 మంది వ్యాదిగ్రస్తులకు ఉచితంగా మందులు, డబ్బులు అందించడము జరుగుతుందని తెలిపారు. డాక్టర్‌రజిత,సిఎచ్‌ఒ విజయలక్ష్మి, ఎచ్‌యిఒ ప్రభులింగం, ఎంఎల్‌పిఎస్ అఖిల్,శ్రీకాంత్, చందర్, సీతాబాయి, కుసుమ కుమారి, వెంకాయమ్మ, నిర్మల,గోపాల్,రాజునాయక్,విజయ్, ఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



**పరిగి జూన్ 24 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, పరిగి పట్టణంలోని కొడంగల్‌చౌరస్తాలోటీపీసీసీఅధ్యక్షులు,రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం.. పరిగి శాసనసభ్యులు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్. టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతు భరోసా సంబరాలను నిర్వహించారు..పరిగిపట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ఆధ్వర్యంలో పట్టణ, మండల నాయకులు, రైతులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిగి ఎంఎల్‌ఏ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి చిత్ర పటాలకు పాలాబిషేకంచేశారు. పలువురు మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో రైతుభరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని, కోటి నలభైతొమ్మిది లక్షల ఎకరాలకుపైగారైతుభరోసాఅందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు..నెల 16వ తేదీన నిధుల విడుదల ప్రారంభించి, నేటికి 100 శాతం వ్యవసాయ భూములకు భరోసా నిధుల విడుదల పూర్తి చేసి, రైతులలో కాంగ్రెస్ పార్టీ సంతోషం నింపిందిని తెలిపారు... ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పరశురాం రెడ్డి, అభిరామ్ పంతులు, చిన్న నర్సింలు, మహిపాల్, తౌర్య నాయక్, మాధవ్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి,రవికాంత్‌రెడ్డి,ఏజాజ్‌అనంత రెడ్డి, నసీరుద్దీన్,ఆనందం, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు..



**చౌడాపూర్ జూన్ 24 ప్రభాతవార్త**: మండల కేంద్రంలోని ఓ ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలుచెలరేగి,ఇంట్లో ఉన్నవస్తువులకు నిప్పంటుకున్నాయి..బాధితుడు తొంబ చిన్నయ్యతెలిపిన వివరాల ప్రకారంషార్ట్ సర్క్యూట్తో పడకగది లోనివస్తువులు పూర్తిగా కాలి పోయాయని,దాదాపులక్షాయాభైవేల రూపాయలకుపైగా తీవ్రనష్టం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. గదిలోని కూలర్, సౌండ్‌సిస్టంబాక్సులు,నగదు,ఇతర వస్తువులు కాలిపోయాయనిబాధితుడుతెలిపారు. నష్ట పరిహారం అందించాలని బాధితుడు అధికారులను కోరారు

### రాస్తారోకో నిర్వహించిన గిరిజన సంఘాలు

**తలకొండపల్లి జూన్ 24, ప్రభాతవార్త,:**

తలకొండపల్లి మండల కేంద్రంలోని దొంగరోడ్డు చౌరస్తాలో గత మూడు నెలల క్రితం ఏర్పాటుచేసిన సేవాలాల్ సోమవారం రాత్రి అధికారులు గుట్టు చప్పుడు కాకుండా తొలగించారు. దీంతో మంగళవారం ఉదయం తెలుసుకున్న గిరిజనసంఘాలనాయకులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ సేవాలాల్ విగ్రహాన్ని మా విగ్రహం మాకు అప్పగించాలని, దేవునితో సమానమైన మా కుల దైవంసేవాలాల్ విగ్రహాన్ని తొలగించడం అన్యాయమని, కుట్రపూరితంగా ప్రభుత్వ అధికారులు తొలగించడం ఎంతవరకు సమంజసం అంటూవారు రాస్తారోకో నిర్వహించారు. గిరిజన సంఘాల నాయకులు పోలీసులతో కొద్దిసేపు వాగ్ వివాదానికి దిగారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గోపాల్ నాయక్ లక్ష్మణ్ నాయక్ దేవుల నాయక్ రమేష్ నాయక్ ప్రభు నాయక్ ఈశ్వర్ నాయక్ కృష్ణ నాయక్ బాటనాయక్ బేస్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో కొరవడిన కనీస వసతులు

**ఆమనగల్లు, జూన్ 24,ప్రభాతవార్త:** ఆమనగల్లు బస్టాండ్‌లో కనీస అవసరాలు తీర్చుకోవడానికి ప్రయాణికులు పాట్లు పడుతున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించినమరుగుదొడ్లవసతిపెరిగిన ప్రయాణికుల సంఖ్యకు సరిపోవడం లేదు. రోజురోజుకు పెరిగిపోతున్న ప్రయాణికుల సంఖ్య కనుగుణంగా నేడు మూత్రశాలలు, మరుగుదొడ్ల విస్తరణ లేకపోవడం ప్రయాణికులకు శాపంగా మారిపోయింది. పాలకులు, ఆర్టీసీ అధికారులు చొరవ చూపవలసినఅవసరం ఎంతైన ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. వివరాలలోకి వెళితే... నాలుగు మండలాల ముఖ్య పట్టణంగా పేరుగాంచిన ఆమనగల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ విస్తరణకు నోచుకోలేక ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందల బస్సులు వేల సంఖ్యలో ప్రయాణికుల రాకపోకలు సాగిస్తూ ఆర్టీసీకి ఆదాయం సమకూరుస్తుంది. చుట్టు ప్రక్కల ప్రాంతాలతోపాటు దూర ప్రాంతాల నుండి ప్రయాణికులు బస్టాండ్ కేంద్రంగా ప్రయాణాలు సాగిస్తుంటారు.

రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల రద్దీ మరింతగా పెరిగింది. దశాబ్దాల క్రితం నిర్మించి ఏర్పాటు చేసిన వసతులు పెరిగిన ప్రయాణికులకు సరిపోవడంలేదు. కనీస అసవరాలు తీర్చుకోవడానికి కూడా నానా యాతన పడవలసి వస్తుందని పేర్కొంటున్నారు. బస్టాండ్‌లో ఉన్న సులబ్‌కాంప్లేక్స్ విస్తరించకపోవడంతో మరుగుదొడ్ల కొరత స్పష్టంగా కనిపిస్తుంది.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయంతప్పఅవసరాలు తీర్చడంపై ఆర్టీసీ అధికారులు దృష్టి సారించలేకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏర్పాటు చేసిన నీటి వసతి కూడా సరిపోకపోవడంతో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా నోచుకోలేక తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతున్నది. దీంతో చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలతో పాటు ప్రయాణికులు ఆర్టీసీ తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు.

**స్థలం ఉంది విస్తరించండి..**

బస్టాండ్- ప్రభుత్వ పాఠశాల మధ్యలో ప్రస్తుతం ప్రయాణికుల ప్రాంగణం వెనుక భాగంలో ఆర్టీసీకి సంబంధించిన స్థలం కొంత ఖాళీగా ఉంది. ప్రస్తుతం అది నిరుపయోగం వృధాగా ఉంది. ప్రయాణికుల కనీస అవసరాలు తీర్చుకోవడానికి ప్రస్తుతం ఉన్న సులబ్‌కాంప్లేక్స్ కలుపుకుని మరికొంతగా విస్తరిస్తేప్రయాణికులుకనీస అవసరాలు తీర్చుకోవడానికి అనువుగా ఉంటుందని ప్రజలు, ప్రయాణికులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మాణాలతోపాటు బస్టాండ్ విస్తరణకు కూడా ఈస్థలం అక్కరకు వస్తుందంటున్నారు. ప్రస్తుతం శిథిలావస్తుకు చేరిన రేకుల షెడ్డును తొలగించి సమీపంలోని తాత్కాలిక అద్దెలకు ఇచ్చిన డబ్బాలను వెనుకకు తరలిస్తే బస్టాండ్ కాస్త విస్తరణకు నోచుకుంటుందని అంటున్నారు. బస్టాండ్ ఖాళీ స్థలాన్ని వినియోగించుకునే దానిపై పాలకులు దృష్టి సారించి ఆర్టీసీఅధికారులతోచర్చించాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## తీర్థయాత్రలకు ప్రత్యేక రైళ్లు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్,జూన్24 ప్రభాతవార్త :** తీర్థ యాత్రలకు వెళ్ళే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజలకోసం వచ్చేనెల జూలై 5వ తేది నుండి 13 వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డిఎస్‌జిపి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ప్యాకేజీ వివరాలు (ఐదు జ్యోతిర్లింగ యాత్రన ఎస్‌జెడ్‌బి43), ఉజ్జాయిని (మహాకాళేశ్వర్ - ఓంకారేశ్వర్ ) - త్రయంబకేశ్వర్ - భీమశంకర్ - ఘృష్ణేశ్వర్ ) ఈ యాత్రలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీంశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, మోవ్, నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చునన్నారు. ఈ యాత్ర జూలై 5వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంటుందన్నారు. దీనికి ఒక్కొక్కరికి సాధారణ టికెట్ ధర రూ.14700, 3 ఏసీ ధర రూ.22900, 2 ఏసీ ధర రూ.29900 ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, నాందేడ్ ముద్దడ్, పూర్ణ మీదుగా వెళ్తుందన్నారు. సౌకర్యాలు రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు(ఉదయం అల్పాహారం), భోజనం, రాత్రి భోజనం), వాటర్ బాటిల్, టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు(అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్, అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితం, ప్రతి రైలులో 718 మంది ప్రయాణీకులు ఉంటారన్నారు. ప్రతీ 70 మందికి ఇద్దరు కో-ఆర్డీనేటర్లు అందుబాటులో ఉండి, అన్ని సౌకర్యాలు సమరూర్చడం జరుగుతుందన్నారు. కోచ్‌కి ఒక సెక్యూరిటీ గార్డ్, ఆదేవిధంగా రైలులో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని వెల్లడించారు. మిగితా వివరాల కోసం9701360701,9281495843, 9281030750, 9281030749 నంబర్లకుసంప్రదించాలన్నారు. అదేవిధంగా డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.ఐఆర్‌సిటిసిటూరిజం.కమ్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

### గ్రామ బిసిసేన మహిళా కమిటి ఎన్నిక

**షాద్‌నగర్,ప్రభాతవార్త,జూన్23:**ఫరూఖ్‌నగర్‌మండల పరిధిలోని రాసుమల్లగూడ గ్రామంలో బీసీసేన మహిళా కమిటీని ఎన్నుకున్నట్లు బీసీసేన మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ తెలిపారు. ఈ సందర్భంగా జలజ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాలలో తిరుగుతూ మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, మహిళలను చైతన్యవంతం చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప మాట్లాడుతూ బీసీ మహిళలు ఇంకా వెనకబాటుతనంలోనే ఉన్నారని, వారు చైతన్యంతో ముందుకు వచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు మేకల వెంకటేష్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, నందిగామ మండల ఉపాధ్యక్షుడు నర్సింలు, చౌదరిగూడ మండల అధ్యక్షురాలు ప్యాట జయ, పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**తలకొండపల్లి జూన్ 24, ప్రభాతవార్త**,తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన పాలాది శ్రీకాంత్(25), అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈనెల 23న నాడు తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామం నుంచి కల్వకుర్తి పట్టణానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో యంగంపల్లి గ్రామ సమీపంలో బైక్ పై వస్తూ రోడ్డు పక్కలోని విద్యుత్ స్తంభానికి ఢీకొని కింద పడిపోయాడు. మంగళవారం ఉదయం అతని సెల్ఫోన్ కు ఫోన్ చేయగా ఉదయం పాలకు వెళ్లే రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంగళవారం నాడు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా శ్రీకాంత్ అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. పాలాది శారద శీను దంపతులకు ఏకైక కుమారుడైన శ్రీకాంత్ మృతి చెందడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి.ఆర్థికసహాయంతలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామానికి చెందిన పాలాది శ్రీకాంత్ రోడ్డు ప్రమాదాన్ని గురై మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులను గ్రామమాజీ సర్పంచ్ ధరణి శివశంకర్ రెడ్డి పరామర్శించివ్యక్తిగతంగామూడువేలరూపాయలుఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరేష్ రాజ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దరువులశంకర్,గ్రామస్తులు ఈశ్వర్, రజనీకాంత్, నవీన్, తదితరులున్నారు.

### ఆశావర్కర్లకు 26వేల రూపాయల వేతనం ఇవ్వాలి

**..డిఎంఅండ్‌హెచ్‌ఓకు వినతిపత్రం**



**మేడ్చల్‌జిల్లాప్రతినిధి, జూన్24, ప్రభాతవార్త**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆశావర్కర్లకు 26వేల రూపాయలస్థిర వేతనం ఇవ్వాలని,¯ ఎట్టుబడి దారుల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశాలు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు కోశాధికారి ఉన్నికృష్ణ కోరారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరిని కలిసి ఆశావర్కర్లకు స్థిర వేతనం 26వేల రూపాయలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల, కాంట్రాక్టర్ల ప్రయోజనాల, లాభాల కోసం కార్మికులను ఇబ్బందులు పెట్టటానికి బానిసలు చేయటానికి ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు.

ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశవర్కర్లకు గుర్తింపును ఇవ్వాలని, స్థిర వేతనం 26వేల రూపాయలు అందించాలని ప్రమాదకరమైన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని ఆయనడిమాండ్ చేశారు. దీనిలోపలువురు సిఐటియు నాయకులు పాల్గొన్నారు

### వరదనీరు సముద్రంలోకి వెళ్లకుండా ఆపేందుకే బనకచర్ల..

**టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు**



**షాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ సీఎం గా జగన్ ఉన్న సమయంలోనే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంకోసం ప్రతిపాదనలు జరిగాయని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు జక్కని నర్సింహులు అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బక్కని మాట్లాడుతూ... వర్షపు నీరు సముద్రంలోకి వృథాగా పోకుండా మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ లు ఉన్నపుడు ప్రగతి భవన్‌లో బనకచర్ల ప్రాజెక్టుడు రూపకల్పన చేశారన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ పెద్దన్న పాత్ర పోషించి ఆ నీటితో రాయలసీమకునీరు అందించి రతనాల సీమగా మార్చుతానన్నారాని గుర్తుచేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నాయకులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిల సైన ఆరోపణలు చేస్తున్నారని, వాస్తవాలను కప్పిపెట్టి తప్పుడు ప్రచారం చేయడం తగదని సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో జలవనరుల సమస్యలు ఉంటే కేంద్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర సంఘం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అన్నదమ్ములాగ, మిత్రులాగా ప్రేమపూర్వకంగా మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలి కానీ, మరోకరిపై, నిందలు వేయడం బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలన్నారు. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబుకి తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి నష్టం చేసే ఉద్దేశం లేదన్నారు. బీఆర్ఎస్,కాంగ్రెస్,టీడీపీకలిసిబనకచర్లపై హైదరాబాద్‌లో గానీ,ఢిల్లీలో వేదికగా అఖిలపక్షం ఆధ్వర్యంలో చర్చిద్దామన్నారు. తెలుగు రాష్ట్రాలకు 15 సంవత్సరాలుగా సీఎంగా పనిచేసిన చంద్రబాబును కేటీఆర్ తెలంగాణ నుండి మీ గురువును తరిమేశామనడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. ఈ పార్టీ నాయకులు దాదె పోచయ్య, లక్ష్మీ మ్మనారాయణ, శ్రీశైలం పాల్గొన్నారు.

### వేల్జాల్ రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్



**తలకొండపల్లి జూన్23,ప్రభాతవార్త,** తలకొండపల్లి మండలం వేల్జాల్ గ్రామం లోని రైతు వేదిక లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఏ.ఏ నాగార్జునగారు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ.అంజయ్య గౌడ్,మాజీ.ఏ.ఏ. లు జి.శ్రీనివాస్ మూర్తి ఎం.అంబాజి ,తి.సి.వీ శిరీష , నాయకులు పి.అశోక్ బాబు , కే .నర్సిరెడ్డి , డి. తిరుపతి రెడ్డి, అజీజ్ ,టి కృష్ణయ్య గౌడ్ , ఏ.రాజేందర్ రెడ్డి, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, పి.సుదర్శన్, సి.కృష్ణ రెడ్డి,బి. శ్రీనివాస్ రెడ్డి, రైతులు సోదరులు, బి .బాలస్వామి బి.వెంకటేష్ బి.మల్లయ్య ఏ.ఆంజనేయులు ఏ .రవీందర్ గౌడ్ బి కృష్ణయ్య,సుదర్శన్ రెడ్డి,సి .వెంకటయ్య, గాలయ్య , గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎం.శరత్,సీసీలక్ష్మయ్య,గ్రామపంచాయతీకారొబర్ జి.రవి,పి.చంద్రకళ,బుక్ కీపర్లు ఏ. కల్పనా, పి.మంగమ్మ, పాల్గొన్నారు పాల్గొన్నారు.

### ప్రభుత్వంలో రైతులకే తొలి ప్రాధాన్యం

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

కడ్తాల్ జూన్ 24, ప్రభాత వార్త : రైతు భరోసా విజయోత్సవల్లో భాగంగా మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండల ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయిలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని వారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, యట నరసింహ, గుడురు శ్రీనివాస్ రెడ్డి, బిచ్చ నాయక్, బిక్య నాయక్, మండల అదికారులు, రైతులు పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**మేడ్చల్, జూన్24. ప్రభాతవార్తః** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి బాసురేగడి గ్రామంలోని సెయింట్ క్లారెట్ పాఠశాలలోని పేద విద్యార్థులకు మాజీ జడ్పీటీసీ, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను విరాళంగా అందజేశాడు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు కోమలత, మరియు గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఉపాధ్యక్షురాలు శిల్పా, కాంగ్రెస్ నాయకులు అబ్రార్ ఖాన్, జీడి విజయ్ కుమార్, టీ.కుమార్, జి. సుధాకర్,టీ. ప్రశాంత్,జీడి. శ్యామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివారెడ్డిపల్లిలో రైతుభరోసా వారోత్సవాలు

**దోమ.జూన్.24 ప్రభాతవార్త** : కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత రైతులందరికి,ౠతుభరోసా,రైతు రుణమాఫీ ఒకే విడతలో అందించడము జరిగిందని దోమ మండల కాంగ్రెస్‌పార్టీఅధ్యక్షులు మాలి విజయకుమార్‌రెడ్డి అన్నారు.మంగళవారం నాడు దోమ మండల కేంద్రములోనిఅంబేద్కర్‌కు పూలమాలలు వేసి రైతు భరోసా సంబురాల్లో బాగంగ టపాసులు కాల్చారు.అనంతరంమండల పరిదిలలోని శివారెడ్డిపల్లి గ్రామములోని రైతు వేదిక భవనంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిౠతు నేస్తం కార్యక్రమము వీడియో కాన్సరెన్స్ కార్యక్రమములో పాల్గొన్నారు.

ఈ సందర్బముగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదరించి అందరికి సముచిత న్యాయం చేస్తుందనిఅన్నారు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం,200 వందల యూనిట్‌ల వరకు ఉచిత కరెంట్,ఉచిత గ్యాస్, ఇండ్లులేనివారికి ఇందిరమ్మ ఇళ్లు అందించడము జరుగుతందని తెలిపారు. వచ్చె సంవత్సరాల్లో అన్నివర్గాలప్రజలుఎంతో అబివృద్ది చెందబోతున్నారని అన్నారు. ఈకార్యక్రమములోపిఎసిఎస్ చైర్మెన్



దోమలో బాణాసంచాలు కాలుస్తున్న కాంగ్రెస్ నాయకుల్లు

యాదవరెడ్డి,పర్గిమార్కెట కమిటిడైరెక్టర్ గుండాల్‌ప్రభాకర్‌రెడ్డి,నాయకులు బంగ్లయాదయ్యగౌడ్, రాఘవేందర్‌రెడ్డి,మాలిశివకుమార్‌రెడ్డి, దోమ పిఎసిఎస్ డైరెక్టర్‌లు జాకటి వెంకటయ్య,మోత్కూర్ శ్రీనివాస్,మాజిసర్పంచ్‌లుమైలారం రాజునాయక్, పాలసంఘం మాజి చైర్మెన్ దుద్యలవ ఎల్లయ్యయాదవ్ ,దోమ పాఠశాలచైర్మెన్‌గౌస్,యాదయ్య,మాజియంపిటిసిలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాఠశాల రుణం తీర్చుకోవడం అభినందనీయం

**మండల విద్యాధికారి నర్సింగ్‌రావు**



పాఠశాలకు టేబుల్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

**పెద్దేముల్, జూన్24, ప్రభాతవార్త:** చిన్ననాటినుంచిపాఠశాలలో విద్యా బుద్దులు నేర్చుకొని, ప్రయోజకులైన తరువాత పాఠశాల రుణం తీర్చుకోవడం అభినందనీయమని మండల విద్యాదికారి నర్సింగ్‌రావు అన్నారు. పెద్దేముల్ మండలంలోని ఇందూరు జడ్‌పిహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థులు 1999-2000 బ్యాచ్‌పాఠశాలకు తమ జ్ఞాపకార్థంగా ఆఫీస్ టేబుల్‌ను అందజేశారు. ఈ సందర్బంగా యంఈఓ నర్సింగ్‌రావు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండాపూర్వ విద్యార్థులు పాఠశాలకు తమవంతు సహాయం చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు. సమాజం మనకు ఏమి ఇచ్చింది అని కాకుండా సమాజానికి మనం ఏంచేశామనే ఆలోచనతో ముందుకు సాగాలని అన్నారు. ప్రతిఒక్కరు మంచి మనుసుతో ఆలోచిస్తే వారికి మంచే జరుగుతుందని, అందుకు ఉదహరణగా1999-2000 బ్యాచ్ విద్యార్థులు అని గుర్తుచేశారు. వారిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు.పాఠశాలఇంచార్జ్ కే.అంజయ్య, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు లక్ష్మారెడ్డి, స్వప్న, సుకుమార్, క్రిష్ణ, సత్తార్, శ్రీకాంత్, ప్రశాంత్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర పభుత్వం పనిచేస్తుంది



**పూడూరు, జూన్24, ప్రభాతవార్త:** రైతుసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వంపనిచేస్తుందనిపిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు.తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలోని రైతులందరికి ప్రభుత్వం రైతుభరోసా డబ్బులు ఖాతాల్లో వేసిన సందర్బంగా మంగళవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వర్షాకాలానికి సంబందించిన డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు.సిఎం గతంలో ఇచ్చిన 6 హామీలను నెరవేర్చేందుకు కృషిచేస్తున్నారని వివరించారు.భూసమస్యల పరిష్కారంకోసం ధరణి స్థానంలో భూమాతను ఏర్పాటుచేసి రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లాకాంగ్రెస్‌పార్టీప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, పెంటయ్య,ఎస్ శ్రీనివాస్,మండల మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, నాయకులుఅజీం పటేల్,శ్యాసుందర్‌రెడ్డి,చిన్న నారాయణ, అబ్రహం, భాస్కర్,చెన్నయ్యగౌడ్,నర్సింలుగౌడ్,బాలమణి,పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమల్లో వాసవి క్లబ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్23** : షాద్‌నగర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్‌టూ డస్క్ కార్యక్రమం ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వాసవి క్లబ్ షాద్‌నగర్ అధ్యక్షుడు కల్వ మాణిక్యం, వాసవి క్లబ్‌వనిత అధ్యక్షురాలు కల్వ మధుప్రియలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లబ్ ఇంటర్‌నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బెజుగం రాజేశ్వర్ రావు, పరిశీలకురాలిగా క్లబ్ క్యాబినెట్ సెక్రెటరీవినయసంతోషి, రీజియన్ చైర్మన్ అర్థం లక్ష్మీ నారాయణలు హాజరయ్యారు.పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంపీవో మనోహర్‌తో కలిసి నోటు పుస్తకాలు అందించినట్లు తెలిపారు. పట్టణంలోనికన్యకాపరమేశ్వరి దేవాలయంలో విశ్రాంత సైనిక ఉద్యోగులను శాలువాతోసన్మానించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆలయానికి 2వేలలీటర్లవాటర్‌ట్యాంకును బహుకరించారు. పట్టణంలో చెప్పులుకుట్టుకునేవారికి అవసరమైన సామాగ్రిని అందజేసినట్లు వారు తెలిపారు. ఆయాక్లబ్ కార్యదర్శులు కొవ్వూరు నవీన్ కుమార్, పిన్నం స్రవంతి, కోశాధికారులు గుబ్బ సురేష్ కుమార్, పాపిశెట్టి స్వప్న, జోన్ చైర్మన్లు గుడిపల్లి వెంకట రమణ, కొండా రమ, ఇంటర్‌నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దొంతు పాండు రంగయ్య, సూరిశెట్టి నరసింహ గుప్త, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు వాడకట్టు విజయ్ కుమార్, ఎల్కుర్తి శ్రీనివాస్, బాల రాజేష్, గార్లబడి నవీన్ కుమార్, గుంత సత్యనారాయణ, పెద్ది రాంమోహన్, తాటివిజయ్, బండారి ఆనంద్ ,దండు రాంమోహన్, దండుశ్రీనివాసులు, రవికుమార్, పాల్గొన్నారు.

### సిపిఐ మండల స్థాయి మహాసభలు



**కొత్తూరు, ప్రభాతవార్త, జూన్23**:సిపిఐ మండల మహాసభలు మంగళవారం మండల పరిధిలోని జేపీ దర్గాలో ఘనంగా నిర్వహించారు. ఈ సహలకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని మాట్లాడుతూఅమెరికాసామ్రాజ్యవాదంప్రపంచ దేశాలపై దౌర్జన్యం చేస్తుందని ,ఖనిజ,ఇంధన సంపదలపై ఆధిపత్యం సాధించేందుకు అమెరికాచేస్తున్నదాడులనుప్రజాస్వామ్యవాదులు ఖండిం చాలని పిలుపునిచ్చారు. పాలస్తీనా గాజా నగరంపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు అమెరికా మద్దతు ఉందని, శాంతిని కోరే ప్రపంచ దేశాలు ఈ దాడులను ఖండించాలన్నారు.ప్రతిగ్రామంలో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, జిల్లాలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూముల్లో, భూదాన భూముల్లో గుడిసెలు వేసి భూ పోరాటాలు చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా మండల సీపీఐ నూతన కమిటీని ఎన్నకున్నారు. మండల కార్యదర్శిగా ఎండి షకిల్, సహాయ కార్యదర్శిగా ఎం.శేఖర్ రెడ్డి, రోజా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వారితోపాటు15మందితోకూడినకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలలో మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మంజుల, ఇన్‌సాబ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మార్బుల్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సక్ర నాయక్,మండల కార్యదర్శులు ఎం.డి.షకిల్, గడ్డం జంగయ్య,సంజీవ కుమార్,జంగయ్య,అజ్మత్‌అలీ,మహ్మద్ హుస్సేన్, తాహెర్, పాల్గొన్నారు.

### ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**షాబాద్, జూన్24, ప్రభాతవార్త:**మండల పరిధి లోని నాగర్ కుంట గ్రామంలో పూర్వవిద్యార్థులఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పూర్వపు ఉపాధ్యాయులు రామయ్య రాజిరెడ్డి స్వరూప అరుంధతిలను శాలువాలు పూలమాలతో సత్కరించి మాట్లాడారు. గత 30 సంవత్సరాల తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులు తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు చాలామంది విద్యార్థులు ఎక్కువగా పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ ఇయర్స్ ని సెలబ్రేట్ చేసుకుంటారు కానీ బాల్య దశలో చదువుకున్న విద్యార్థులు ఒకటవ తరగతి నుంచి ఏడు వరకు చదివిన బాల్య విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.